RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 100 | ఏప్రిల్ 30 గురువారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 100 | April 30 Thursday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


**ఇకపై తాను "మంచివాడిగా" ఉండబోను 'ట్రూత్ సోషల్' ద్వారా ఘాటుగా ట్రంప్ హెచ్చరిక**

2

# తుమ్మిడిహెట్టిని నిర్మిస్తాం

### అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ జనసంఘర్షణ**
తెలంగాణలోని తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి సంబంధించిన కార్యాచరణను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పురోగతిపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. బ్యారేజీని 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో ముంపు ప్రభావం కనిష్టంగా ఉంటుందని, ఒకవేళ ముంపు వాటిల్లితే బాధితులకు పరిహారం చెల్లించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహకారం తీసుకోవాలని, ఈ మేరకు ఆయనకు లేఖ రాయాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సూచించారు. తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత ఎక్కువగా ఉండటంతో పాటు అక్కడి నుంచి నీటిని తరలించడం సులభతరమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ఐఐటీ హైదరాబాద్, ఆర్వీ అసోసియేట్స్ సంయుక్తంగా నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ప్రభుత్వం ముందుంచాయని వివరించారు. ఈ ప్రతిపాదనల ఖర్చు, లాభనష్టాలపై క్షుణ్ణంగా పరిశీలన జరుపుతున్నామన్నారు. అదేవిధంగా, మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పునరుద్ధరణ పనులపై కూడా సీఎం దిశానిర్దేశం చేశారు. వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు అవసరమైన ఎస్పీటీ, పెర్మిబిలిటీ టెస్టులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనులు త్వరితగతిన

మిగతా 2వ పేజిలో..

# రాజకీయాల్లో అధికారం రావడం, పోవడం అనేది సహజం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్ జనసంఘర్షణ**
రాజకీయాల్లో అధికారం రావడం, పోవడం అనేది సహజమైన ప్రక్రియ అని, దీనిపై తామేమీ ఆందోళన చెందడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బుధవారం తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ చేరికల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రభుత్వాలు మారినా ప్రజల స్థితిగతుల్లో మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందని, తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశంతో పాటు బీఆర్ఎస్ మాత్రమే బలంగా నిలబడ్డాయని గుర్తు చేశారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ ఎంతో ముందుచూపుతో ప్రజలను హెచ్చరించారని, తొందరపడి కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగం అవుతారని కల్వకుర్తి సభలో చెప్పిన మాటలు ఇప్పుడు

మిగతా 2వ పేజిలో..

# ఇంధన కొరతలేదు

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్ జనసంఘర్షణ**
తెలంగాణ రాష్ట్రంలో ఇంధన లభ్యతపై వస్తున్న వార్తలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టతనిస్తూ, రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ మరియు ఎల్పీజీ సిలిండర్ల కొరత ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, పెట్రోల్ ఉత్పత్తుల కొరతపై కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని సూచించారు. విపక్ష నాయకులు, సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని, ఇంధనం కోసం క్యూలు కట్టాల్సిన అవసరం లేదని ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో భయాందోళనతో పెట్రోల్, డీజిల్‌ను ఇళ్లలో

మిగతా 2వ పేజిలో..

# 95.1శాతం ఉత్తీర్ణత

### పదో తరగతి ఫలితాలు విడుదల



**హైదరాబాద్ జనసంఘర్షణ**
తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు ఈ ఫలితాలను అధికారికంగా వెల్లడించారు. ఈ ఏడాది మొత్తం 95.1 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ఎప్పటిలాగే బాలికలే పైచేయి సాధించారు. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత నమోదు చేయగా, బాలురు 94.07 శాతంతో నిలిచారు. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 5.28 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్రంలోని 5,731 పాఠశాలలు 100 శాతం ఉతీరతను సాదించి రికారు

మిగతా 2వ పేజిలో..

# ఐదు రాష్ట్రాల్లో ఘనవిజయం

### ప్రధాని మోడీ ఆశాభావం



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
పశ్చిమ బెంగాల్ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించి హ్యాట్రిక్ కొట్టబోతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయిలో ప్రతిష్టాత్మకమైన 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెంగాల్‌లో జరుగుతున్న పోలింగ్ సరళిని ప్రస్తావించారు. గత ఆరేడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని విధంగా, ప్రజలు ఎటువంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని, పోలింగ్ కేంద్రాల వద్ద కనిపిస్తున్న భారీ క్యూలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మే 4న వెలువడబోయే ఫలితాల్లో బెంగాల్‌లో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని, ఇది అభివృద్ధి భారత్ సంకల్పానికి మరింత బలాన్ని చేకూరుస్తుందని

మిగతా 2వ పేజిలో..

# తిరుమల శ్రీవారి భక్తులపై విమాన ప్రయాణ భారం

**తిరుపతి జనసంఘర్షణ**
తిరుమల శ్రీవారి భక్తులపై అంతర్జాతీయ పరిణామాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. గల్ఫ్ యుద్ధ వాతావరణం కారణంగా ఇంధన ధరలు పెరగడంతో విమాన ప్రయాణ ఛార్జీలు భారీగా భారమయ్యాయి. దీంతో తిరుపతికి వచ్చే విమాన ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఈ ప్రభావం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) జారీ చేసే శ్రీవాణి ట్రస్టు టికెట్ల విక్రయాలపై పడింది. ముఖ్యంగా తిరుపతి విమానాశ్రయంలోని కౌంటర్ వద్ద గత ఒకటిన్నర నెలగా శ్రీవాణి టికెట్లు పెద్ద సంఖ్యలో మిగిలిపోతున్నాయి. సాధారణంగా రోజుకు విమానాశ్రయం కోటా కింద కేటాయించే 200 టికెట్లలో 40 శాతానికి పైగా టికెట్లు అమ్ముడుపోకుండానే కౌంటర్లు మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఆన్‌లైన్‌లో విడుదల చేసే 800 టికెట్లు నిమిషాల్లోనే పూర్తవుతున్నప్పటికీ,



మిగతా 2వ పేజిలో..

# తుమ్మిడిహెట్టిని నిర్మిస్తాం

**మొదటిపేజీ తరువాయి..** జరిగేలా సమన్వయ కమిటీ పర్యవేక్షించాలని, పునరుద్ధరణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు నివేదించాలని మంత్రి అధికారులకు సూచించారు.

## రాజకీయాల్లో అధికారం రావడం, పోవడం అనేది సహజం

**మొదటిపేజీ తరువాయి..** నిజమవుతున్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు వంటి పథకాలను ఎన్ని విమర్శలు వచ్చినా నిరంతరాయంగా అందించారని, కానీ ప్రస్తుత పాలనలో రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని విమర్శించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తనకు ఎలాంటి వ్యక్తిగత వైరం లేదని కేటీఆర్ స్పష్టం చేస్తూ, కేవలం సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తీరునే తాము ప్రశ్నిస్తున్నామని తెలిపారు. “అన్న వస్త్రానికి పోతే ఉన్న వస్త్రం పోయినట్లు” ప్రజల పరిస్థితి మారిందని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని నియోజకవర్గాల్లో ప్రజలు స్థానిక ఎమ్మెల్యేలపై వ్యతిరేకతతో వారిని ఓడించారని, ఆ ప్రభావం కేసీఆర్ ముఖ్యమంత్రి కాకపోవడానికి కారణమైందని విశ్లేషించారు. పదేళ్ల పాలన తర్వాత మార్పు కావాలని జనం కోరుకోవడం వల్లే ఈ ఫలితాలు వచ్చాయని, ఎన్నికల ముందే సర్వేల్లో ఈ విషయం స్పష్టమైందని వెల్లడించారు. ఎన్నికల తర్వాత ఎదురైన ఓటమి, కేసీఆర్‌కు గాయం కావడం, కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారడం వంటివి తమకు షాక్ ఇచ్చినా, ప్రజల పక్షాన పోరాడటమే తమ లక్ష్యమని కేటీఆర్ పునరుద్ఘాటించారు.

# ఇంధన కొరతలేదు

**మొదటిపేజీ తరువాయి..** నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని, అలాంటి పనులకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. రాష్ట్రానికి కావాల్సిన ఇంధన నిల్వల గణాంకాలను వివరిస్తూ, తెలంగాణలో రోజువారీ పెట్రోల్ అవసరం 6,400 కిలోలీటర్లు ఉండగా, ప్రస్తుతం 10,300 కిలోలీటర్ల సరఫరా అందుబాటులో ఉందన్నారు. అలాగే 8,000 కిలోలీటర్ల డీజిల్ అవసరానికి గానూ, 19,300 కిలోలీటర్లను సరఫరా చేస్తున్నామని వివరించారు. అంతర్జాతీయంగా అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతల కారణంగా దిగుమతుల్లో స్వల్ప ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వ ముందుజాగ్రత్త చర్యల వల్ల దేశంలోగానీ, రాష్ట్రంలోగానీ ఎక్కడా కొరత రాకుండా చూస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా 88 శాతం చమురును ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నప్పటికీ, మన వద్ద సరిపడా స్టాక్ ఉందని ఆయన భరోసా ఇచ్చారు. రాహుల్ గాంధీ వంటి ప్రతిపక్ష నేతలు రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న ‘పానిక్’ కామెంట్లను ప్రజలు విశ్వసించవద్దని, ఒకవేళ భవిష్యత్తులో ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వమే స్వయంగా వెల్లడిస్తుందని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# 95.1శాతం ఉత్తీర్ణత

**మొదటిపేజీ తరువాయి..** పాఠశాలల్లో మాత్రం సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైంది. జిల్లా వారీగా చూస్తే, 99.30 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలవగా, 89.23 శాతంతో హైదరాబాద్ జిల్లా చివరి స్థానానికి పరిమితమైంది. విద్యాసంస్థల వారీగా పరిశీలిస్తే, సాంఘిక సంక్షేమ గురుకులాలు 99.10 శాతంతో అద్భుత ప్రతిభ కనబరిచాయి. మాధ్యమాల వారీగా ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 95.86 శాతం, తెలుగు మీడియం వారు 89.14 శాతం, మరియు ఉర్దూ మీడియం విద్యార్థులు 86.71 శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఈసారి ఫలితాలను మీ సేవా వాట్సాప్ నంబర్ (8096958096) ద్వారా కూడా తెలుసుకునే వెసులుబాటు కల్పించారు. దీనికోసం వాట్సాప్‌లో ‘ఎఖ’ అని మెసేజ్ పంపి, ఆపై అని టైప్ చేసి హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేస్తే ఫలితాలు కనిపిస్తాయి. ఈసారి కేవలం గ్రేడ్లు మాత్రమే కాకుండా, విద్యార్థుల మార్కులను కూడా సబ్జెక్టుల వారీగా వెల్లడించడం గమనార్హం.

# ఐదు రాష్ట్రాల్లో ఘనవిజయం

**మొదటిపేజీ తరువాయి..** ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీహార్ అసెంబ్లీ, గుజరాత్ మున్సిపల్ ఎన్నికల విజయాల పరంపర ఈ ఐదు రాష్ట్రాల్లోనూ కొనసాగుతుందని ప్రధాని స్పష్టం చేశారు. అంతేకాకుండా, ఉత్తరప్రదేశ్ అభివృద్ధిలో గంగా ఎక్స్‌ప్రెస్‌వే ఒక నూతన జీవన రేఖగా మారుతుందని ప్రధాని అభివర్ణించారు. సుమారు 36,230 కోట్ల రూపాయల వ్యయంతో 594 కిలోమీటర్ల పొడవునా నిర్మించిన ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు, మీరట్ నుండి ప్రయాగ్‌రాజ్ వరకు 12 జిల్లాలను అనుసంధానిస్తూ పారిశ్రామిక మరియు లాజిస్టిక్ కారిడార్‌గా సేవలందిస్తుందని వివరించారు. ఈ ఎక్స్‌ప్రెస్‌వే అందుబాటులోకి రావడం వల్ల గతంలో 12 గంటలు పట్టే ప్రయాణ సమయం కేవలం 6 గంటలకు తగ్గుతుందని, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో, గంగా మాత ఆశీస్సులతోనే ఇంతటి భారీ ప్రాజెక్టు సాకారమైందని ప్రధాని మోదీ ప్రసంగించారు.

# తిరుమల శ్రీవారి భక్తులపై విమాన ప్రయాణ భారం

**మొదటిపేజీ తరువాయి..** విమానాశ్రయానికి వచ్చే ప్రయాణికుల సంఖ్య తగ్గడంతో అక్కడి కోటా మాత్రం నిరుపయోగంగా మారుతోంది. గతంలో హైదరాబాద్ నుంచి తిరుపతికి ప్రతిరోజూ ఐదు విమాన సర్వీసులు నడిచేవని, మధ్యాహ్నం 11 గంటలకే శ్రీవాణి టికెట్ల కోటా ముగిసిపోయేదని అధికారులు గుర్తు చేస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రయాణికుల రద్దీ తగ్గడంతో కొన్ని విమాన సర్వీసులు రద్దు కావడమే కాకుండా, విమానాశ్రయ కౌంటర్ వద్ద రోజుకు 50 నుంచి 100 వరకు టికెట్లు మిగిలిపోతున్నాయి. గణాంకాల ప్రకారం ఈ నెల 1 నుంచి 22వ తేదీ వరకు అందుబాటులో ఉంచిన 4,400 టికెట్లలో కేవలం 2,980 మాత్రమే విక్రయమయ్యాయి. మంగళవారం కూడా 110 టికెట్లు మిగిలిపోవడం గమనార్హం. శ్రీవాణి టికెట్లకు భక్తుల్లో విపరీతమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో, విమానాశ్రయంలో మిగిలిపోతున్న ఈ కోటాను ఆన్‌లైన్ ద్వారా భక్తులకు అందుబాటులోకి తేవాలని లేదా తిరుమలలో విఐపి బ్రేక్ దర్శనాల ఒత్తిడిని తగ్గించేందుకు సిఫార్సు లేఖల ద్వారా కేటాయించాలని పలువురు భక్తులు అభిప్రాయపడుతున్నారు. దీనివల్ల టికెట్లు వృథా కాకుండా ఆదాయం కూడా సమకూరుతుందని భక్తులు సూచిస్తున్నారు.

# ఇకపై తాను “మంచివాడిగా” ఉండబోను

అమెరికాతో అణు ఒప్పందం విషయంలో ఇరాన్ అనుసరిస్తున్న జాప్యంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇకపై తాను “మంచివాడిగా” ఉండబోనంటూ తన సోషల్ మీడియా వేదిక ‘ట్రూత్ సోషల్’ ద్వారా ఘాటుగా హెచ్చరించారు. తన ప్రత్యేక ఫోటోను షేర్ చేస్తూ, దానికి ‘నో మోర్ మిస్టర్ నైస్ గై’ అనే క్యాప్షన్‌ను జత చేయడం ద్వారా తన తదుపరి వైఖరి ఎంత కఠినంగా ఉండబోతోందో స్పష్టం చేశారు. అణు నిరాయుధీకరణపై ఇరాన్ నిర్మాణాత్మక ధోరణితో వ్యవహరించాలని, లేనిపక్షంలో అమెరికా నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒప్పందం కోసం తాము చేసిన కొత్త ప్రతిపాదనలను అంగీకరించాలని, చర్చల విషయంలో ఇరాన్ తెలివిగా వ్యవహరించలేకపోతోందని ట్రంప్ విమర్శించారు.

ప్రస్తుతం ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతున్నప్పటికీ, అణు ఒప్పంద చర్చల్లో మాత్రం ప్రతిష్టంభన వీడటం లేదు. దీనికి తోడు హార్ముజ్ జలసంధిని అమెరికా దిగ్బంధించడం, ఇరాన్ కూడా నౌకల రాకపోకలను అడ్డుకోవడంతో అంతర్జాతీయ వాణిజ్యంపై ప్రభావం పడుతోంది. ఈ కీలక జలసంధి పునరుద్ధరణ కోసం ప్రపంచ దేశాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ మద్దతు కూడగట్టేందుకు ఇరాన్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగానే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయినట్లు తెలుస్తోంది. ఇరాన్ తీరు మారకుంటే అమెరికా మరింత దూకుడుగా వ్యవహరిస్తుందనే సంకేతాలను ట్రంప్ తాజా పోస్ట్ ద్వారా బలంగా పంపారు.

## లోకేశ్‌కు పలువురు నేతల అభినందనలు

**అమరావతి, ఏప్రిల్29 :** తెలుగుదేశం పార్టీలో మరో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి నారా లోకేశ్‌ను పలువురు నేతలు కలిసి అభినందనలు తెలిపారు. పార్టీ కేంద్ర కార్యాలయంలోని తన ఛాంబర్‌లో లోకేశ్‌ను మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, వివిధ స్థాయి నాయకులు కలిసి శుభాకాంక్షలు చెప్పారు. కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్ పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు నడిపించాలని నేతలు ఆకాంక్షించారు.

అంతకుముందు.. ఎంపీ, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి నారా లోకేశ్ సమక్షంలో కేక్ కట్ చేశారు. శ్రీకృష్ణదేవరాయలకు లోకేశ్ కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## డిజిటల్ అరెస్ట్ మోసాలపై జాగ్రత్త

**వీడియో షేర్ చేసిన మంత్రి పెమ్మసాని**

**అమరావతి, ఏప్రిల్29 :** డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు. పోలీసు అధికారులుగా నటిస్తూ, సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి డబ్బులు వసూలు చేస్తారని తెలిపారు. ఇలాంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఇలాంటి నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఒక వీడియోను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ’డిజిటల్ అరెస్ట్ మోసాలతో జాగ్రత్త!. ఇటీవలి కాలంలో సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ పేరుతో కొత్త రకం మోసాలకు పాల్పడుతున్నారు. పోలీసు అధికారులు లేదా ప్రభుత్వ ప్రతినిధులుగా నటిస్తూ వీడియో కాల్స్ ద్వారా ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అజ్ఞాత కాల్స్, సందేహాస్పద లింకులు, ఓటీపీలు ఎప్పటికీ షేర్ చేయకండి. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే స్థానిక పోలీసులను సంప్రదించండి లేదా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి. స్మార్ట్‌గా ఉండండి, సురక్షితంగా ఉండండి. ఒక్క క్లిక్ మీ భవిష్యత్తును మార్చొచ్చు. జాగ్రత్తగా ఆలోచించండి’ అని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

## తెలుగుదేశం కార్యవర్గ ప్రమాణ కార్యక్రమం

**పాతకొత్తల కలయికతో పలువురికి పదవులు**

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన లోకేశ్**

**అమరావతి, ఏప్రిల్29 :** తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించారు. పార్టీ అధినాయకత్వం పాత, కొత్త నాయకుల కలయికతో కమిటీలను ఏర్పాటు చేయడం ప్రత్యేకతగా నిలిచింది. టీడీపీ చరిత్రలో తొలిసారిగా మండల, క్లస్టర్ స్థాయి నేతలకు కూడా పొలిట్

బ్యూరోలో చోటు కల్పించడం విశేషంగా మారింది. ’కార్యకర్తే అధినేత’ అనే నినాదాన్ని నిజం చేస్తూ, కష్టపడి పని చేసిన నాయకులకు కమిటీల్లో ప్రాధాన్యం ఇచ్చారు. 44 ఏళ్ల పార్టీ చరిత్రలో కూడా కొత్త ఉత్సాహం కనిపించేలా టీడీపీ హైకమాండ్ కమిటీలను నియమించింది. సీనియర్ నాయకుల అనుభవాన్ని, జూనియర్ నాయకుల దూకుడును సమపాళ్లలో కలిపి కమిటీలను రూపొందించారు. ఈ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే మంగళగిరి క్లస్టర్ ఇన్చార్జ్ గుత్తికొండ ధనుంజయ్, గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి కూడా హైలెట్‌గా నిలిచారు. గతంలో సోషల్ మీడియాలో చురుకుగా పని చేసిన పలువురికి కూడా కొత్త కమిటీల్లో అవకాశం ఇవ్వడం గమనార్హం. ఎన్టీఆర్, చంద్రబాబు అధ్యక్షులుగా ఉన్న కాలంలోలాగే, ఈసారి కూడా సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి కీలక బాధ్యతల్లో కొనసాగు తున్నారు. ఈ కొత్త కార్యవర్గంతో టీడీపీకి మరింత బలం చేకూరుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## తండ్రికి విలువ ఇవ్వని కవిత అమ్మ ఎలా అవుతుంది

**అన్నమీద కోపంతో తండ్రిని తిడితే ఎలా**

**ఎంతయినా కెసిఆర్ ఉద్యమకారుడు కదా**

**కెసిఆర్ లేకుంటే కవిత ఎక్కడ ఉండేవారు**

**లిక్కర్ కేసులో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదు**

**తనకు పదవి ఇస్తే మరింత బాగా పనిచేస్తా**

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**యాదాద్రిభువనగిరి, ఏప్రిల్ 29 :** తండ్రికి విలువ ఇవ్వని మనిషి అమ్మ ఎలా అవుతుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కవితను ఉద్దేశించి ప్రశ్నించారు. తన అన్న మీద ఉన్న కోపాన్ని తండ్రి మీద చూపడం తప్పన్నారు. ఈ మేరకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కవిత పార్టీ పెట్టడం.. అది కూడా టీఆర్ఎస్ పేరు మీదనే పార్టీ పెట్టడం హాస్యాస్పదమన్నారు. కూతురికి తండ్రి అంటే ప్రేమ ఉండాలని.. కానీ కవిత తన మొదటి సమావేశంలో తండ్రిని తిట్టి మర్యాద పోగొట్టుకున్నారని అన్నారు. ఉద్యమకారుడు కేసీఆర్‌ను తిట్టడం తనకు బాధేసిందని తెలిపారు. మద్యం కుంభకోణంలో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని.. కేసు పూర్తి కాలేదని ఎమ్మెల్యే తెలిపారు. డబ్బులు ఉన్నాయని పార్టీ పెట్టడమంటే పాన్ షాప్ పెట్టేంత సులువైందన్నారు. మంత్రి పదవిపై అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని... మాట నిలబెట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ విస్తరణ ఉండొచ్చని తెలిపారు. మంత్రి పదవి ఇస్తే మరింత కష్టపడి పనిచేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు, రాజకీయ చర్యలపై స్పందిస్తూ ఆయన పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కవిత పార్టీ ఏర్పాటు విషయాన్ని రాజగోపాల్ రెడ్డి ‘బిగ్ జోక్‘గా అభివర్ణించారు. అదే విధంగా టిఆర్ఎస్ పేరుతో పార్టీ పెట్టడం మరో జోక్ అని వ్యాఖ్యానించారు. కవితకు ఉన్న గుర్తింపు కేవలం ఒక ఉద్యమకారుడు బిడ్డగా మాత్రమేనని, ఆమె స్వతంత్ర రాజకీయ నాయకత్వం ఇంకా నిరూపించుకోలేదని అన్నారు. మొదటి సమావేశంలోనే తన తండ్రి అయిన కేసీఆర్‌ను విమర్శించడం సరైంది కాదని రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తండ్రిపై గౌరవం, ప్రేమ ఉండాలని, అలాంటి విలువలు లేకపోతే ఆమె వ్యక్తిత్వం ప్రశ్నార్థకమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. తండ్రికి విలువ ఇవ్వని మనిషి అమ్మ ఎలా అవుతుందిఅంటూ ఆయన తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే కవిత అన్నపై ఉన్న కోపాన్ని తండ్రిపై చూపడం సరికాదని అన్నారు. కుటుంబ సమస్యలను రాజకీయ వేదికపైకి తీసుకురావడం సరైన పద్ధతి కాదని ఆయన సూచించారు. కవితపై ఉన్న మద్యం కుంభకోణం ఆరోపణల విషయమై.. ఆమెకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని, నిర్దోషి అని తేలలేదని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం డబ్బులు ఉన్నాయనే కారణంతో పార్టీ పెట్టడం అంత సులువు కాదని, అది పాన్ షాప్ పెట్టినంత ఈజీ కాదని వ్యాఖ్యానించారు. తనంతట తాను పోటీ చేసినా కవితకు డిపాజిట్ కూడా రాదని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఇక తన రాజకీయ భవిష్యత్తుపై మాట్లాడుతూ, అధిష్టానం తనకు పెద్ద పదవి ఇస్తే ఆ బాధ్యతను న్యాయంగా నిర్వహిస్తానని తెలిపారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

## దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌దే విజయం

**దేశంలో బిజెపి కులమతాల పిచ్చి రేపుతోంది**

**పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**

**నిజామాబాద్,ఏప్రిల్ 29 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ఉదయం నిజామాబాద్‌లో నూతన కాంగ్రెస్ కార్యాలయ భవనానికి మహేశ్ గౌడ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారని.. దేశం మొత్తం ఆయనవైపు చూస్తోందన్నారు.

# వడదెబ్బకు వృద్ధుడి బలి

❑ మానవత్వం చాటుకున్న కౌన్సిలర్ దండు సారయ్య

ఇల్లందు ఏప్రిల్ 29 (జన సంఘర్షణ)

అగ్నిప్రేరితమైన ఎండలు సామాన్యుల ప్రాణాలను హరిస్తున్నాయి. కొత్త కాలనీ 13వ వార్డుకు చెందిన పగడాల కృష్ణమూర్తి (72) ఈ తీవ్ర వేసవి తాపానికి గురై, వడదెబ్బతో మరణించడం స్థానికంగా పెను విషాదాన్ని నింపింది. శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాల్సిన వయసులో, ప్రకృతి ప్రకోపానికి ఒక నిండు ప్రాణం బలికావడం చూస్తుంటే వాతావరణ మార్పులు సగటు మనిషిపై ఎంతటి ప్రభావం చూపుతున్నాయో అర్థమవుతోంది. ఈ ఘటనతో కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ క్లిష్ట సమయంలో 13వ వార్డ్ కౌన్సిలర్ దండు సారయ్య స్పందించిన తీరు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది. మరణ వార్త విన్న వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, కేవలం ఓదార్పుకే పరిమితం కాలేదు. నిరుపేద స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి అంత్యక్రియల నిర్వహణ భారం కాకూడదని భావించి, తన వంతు బాధ్యతగా రూ. 10,000/- నగదును తక్షణ ఆర్థిక సహాయంగా అందజేశారు. ప్రజాప్రతినిధి అంటే కేవలం అధికార పదవి మాత్రమే కాదు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే భరోసా అని ఆయన మరోసారి నిరూపించారు. రాజకీయాలకు అతీతంగా దండు సారయ్య చేసిన



ఈ సాయం స్థానికుల ప్రశంసలు పొందుతోంది. ఒక పక్క ఎండలు ముదురుతున్న వేళ, ప్రభుత్వ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు ప్రజలను చైతన్యపరచాల్సిన అవసరం ఉందని ఈ ఘటన గుర్తు చేస్తోంది. కేవలం ఓట్ల కోసమే కాకుండా, కష్టాల్లో ఉన్న వార్డు ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడమే తన ప్రథమ కర్తవ్యమని సారయ్య చాటిచెప్పారు. ప్రజలు కూడా మధ్యాహ్న సమయాల్లో బయటకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# అప్పాయిగూడెం గిడ్డంగిలో మొక్కజొన్న నిల్వ ప్రారంభం

❑ రైతులకు ఊరటనిచ్చిన చర్య

సింగరేణి ప్రతినిధి (జన సంఘర్షణ)

అప్పాయిగూడెం గిడ్డంగిలో మొక్కజొన్నల నిల్వ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు. ప్రభుత్వం కొనుగోలు చేసిన మొక్కజొన్నలను నేటి నుండి గిడ్డంగిలో నిల్వ చేయడం ప్రారంభమైంది. దాదాపు పదేళ్లుగా నిరుపయోగంగా ఉన్న అప్పాయిగూడెం గిడ్డంగి, వైరా, ఇల్లందు శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, కోరం కనకయ్యల చొరవతో మళ్లీ ఉపయోగంలోకి వచ్చింది. గిడ్డంగి రహదారి క్రింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందజేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఈ చర్యలకు రూపం దాల్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలనే లక్ష్యంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో నిల్వ సౌకర్యం





కల్పించేందుకు గిడ్డంగిని సిద్ధం చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగి అధికారి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్, నాయకులు గుగులోత్ భీముడు, ఉప సర్పంచ్, గ్రామ సెక్రటరీ, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ చర్యతో రైతులకు సరైన నిల్వ సౌకర్యం లభించి, తమ పంటలకు సరైన విలువ దక్కే అవకాశాలు మెరుగవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


# అశ్వరావుపేట మైనారిటీ బాలికల పాఠశాలలో ఎస్ఎస్సీ విద్య ఫలితాల ప్రభంజనం











29-4-2026 జన సంఘర్షణ

భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట స్థానిక మున్సిపాలిటీ పరిధిలో రింగ్ రోడ్ నందు ఉన్న మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో ఉన్న 33మంది విద్యార్థులు ఈ సంవత్సరం 2025-26 పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి వరుసగా ఆరోసారి 100% ఫలితాలు సాధించి సత్తా చాటుకున్నారు. ఈ ఫలితాలలో 600 మార్కులు గాను షేక్ బహిర 569 మార్కులు, పి.లసీరా 568. షేక్ సనా 562, షేక్ నజియా 556 మార్కులు సాధించారు. 33 మంది విద్యార్థులలో 24 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను. వారి విజయానికి తోడైన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ టీ.సంగీత అభినందించారు. 100% మార్కులు సాధించడానికి కృషి చేసిన ప్రిన్సిపాల్ టి.సంగీత, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేసిన విద్యార్థుల తల్లితండ్రులు.

# సూరత్ పీఠంపై తెలుగు తేజం

❑ కవిత విజయప్రస్థానంపై బొద్దుల రంజిత్ కుమార్ నేత ప్రశంసలు

ఇల్లందు ఏప్రిల్ 29 (జన సంఘర్షణ)

రాజకీయాల్లో గెలుపు గుర్రం ఎక్కడం ఒక ఎత్తు అయితే, పుట్టిన గడ్డను వదిలి వలస వెళ్ళిన చోట, ప్రాంతీయ భేదాలను అధిగమించి వరుసగా రెండోసారి ప్రజాదరణ పొందడం మరో ఎత్తు. గుజరాత్ లోని సూరత్ మహానగర మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వార్డు నంబర్ 25 నుండి ఘన విజయం సాధించిన ఎనగందుల కవిత. నేడు తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారు. ఈ విజయం పట్ల పద్మశాలి యువజన సంఘం నాయకులు బొద్దుల రంజిత్ కుమార్ నేత హర్షం వ్యక్తం చేస్తూ ఒక లోతైన సందేశాన్ని విడుదల చేశారు. “ఈ గెలుపు కేవలం సంఖ్యాపరమైన విజయం కాదు; ఇది అక్కడి ప్రజలు కవిత  నాయకత్వంపై ఉంచిన అచంచలమైన విశ్వాసానికి నిదర్శనం” అని రంజిత్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్యంగా తెలంగాణ నుండి వలస వెళ్లి అక్కడ స్థిరపడిన వేలాది మంది కార్మికులకు, సామాన్యులకు ఆమె ఒక ‘అమ్మ’లా, కొండంత ధైర్యంగా నిలుస్తున్న తీరు ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. కేవలం కౌన్సిలర్‌గా పదవిని అలంకరించడమే కాకుండా, మహిళా సాధికారతకు బాటలు వేస్తూ, మరింత మంది మహిళలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత ఆమెపై ఉందని గుర్తు చేశారు. నాయకత్వం అంటే



అధికారం చలాయించడం కాదు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమేనని ఈ విజయం నిరూపించింది. కవిత సేవా దృక్పథం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆమె ప్రయాణం యువతకు స్ఫూర్తినివ్వాలని రంజిత్ కుమార్ ఆకాంక్షించారు. పరాయి గడ్డపై మన తెలుగు బిడ్డ సాధించిన ఈ విజయం పద్మశాలి కుల బాంధవులకే కాకుండా, తెలుగు వారందరికీ గర్వకారణంగా నిలుస్తోంది.

# దశాబ్ద కాలపు నిరీక్షణకు మోక్షం: అప్పాయిగూడెం గిడ్డంగిలో ప్రారంభమైన మొక్కజొన్న నిల్వలు

ఇల్లందు ఏప్రిల్ 29 (జన సంఘర్షణ)



పాలకుల చిత్తశుద్ధి, ప్రజాప్రతినిధుల చొరవ తోడైతే ఏళ్ల తరబడి మూలనపడ్డ ప్రభుత్వ ఆస్తులు ప్రజోపయోగంగా మారుతాయని అప్పాయిగూడెం గిడ్డంగి నిరూపిస్తోంది. గత పదేళ్లుగా నిరుపయోగంగా ఉండి, శిథిలావస్థకు చేరువైన ఈ గిడ్డంగికి వైరా, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యల,మాలోతు రాందాస్ నాయక్, ప్రత్యేక కృషితో ఎట్టకేలకు మోక్షం లభించింది. రైతు పండించిన ప్రతి గింజను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో భాగంగా, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా సేకరించిన మొక్కజొన్నలను ఇక్కడ నిల్వ చేసే ప్రక్రియను ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు ఘనంగా ప్రారంభించారు. గిడ్డంగి రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారం ఇప్పిస్తామన్న హామీతో పనులను ముందుకు తీసుకెళ్లడం గమనార్హం. ఈ చొరవ కేవలం ఒక భవనానికి ప్రాణం పోయడమే కాకుండా, స్థానిక రైతులకు రవాణా ఇబ్బందులు తప్పించి, వారి కష్టానికి భద్రత కల్పించే దిశగా పడిన గొప్ప అడుగు. ఈ కార్యక్రమంలో గిడ్డంగి అధికారి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సర్పంచ్ దండు ప్రవీణ్ తదితర నేతలు పాల్గొని, వ్యవసాయాభివృద్ధిలో ఇదొక మైలురాయిగా అభివర్ణించారు.

# ఆసరా కోల్పోయిన పేదలకు ‘జాతీయ కుటుంబ ప్రయోజన పథకం’ ఒక వరం

ఇల్లందు ఏప్రిల్ 29 (జన సంఘర్షణ)



కుటుంబానికి వెన్నెముకలా నిలిచే పోషకుడు అకాల మరణం చెందితే, ఆ ఇల్లు చీకటిమయమవుతుంది. అలాంటి కష్టకాలంలో పేద కుటుంబాలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ‘జాతీయ కుటుంబ ప్రయోజన పథకం’ ఒక చిన్న ఆశాకిరణం. 18 నుంచి 59 ఏళ్ల లోపు వయస్సు ఉండి, కుటుంబ భారాన్ని మోస్తున్న వ్యక్తి మరణిస్తే, సదరు వైట్ రేషన్ కార్డ్ కలిగిన బాధిత కుటుంబానికి రూ. 20,000 ఆర్థిక సాయం అందుతుందని డీఆర్డీఓ విద్యా చందన పేర్కొన్నారు. 2017 ఏప్రిల్ 13 నుంచి ఇప్పటి వరకు జరిగిన మరణాలకు ఈ పథకం వర్తిస్తుంది. మరణించిన వ్యక్తి లేని లోటును ఏ సంపదా భర్తీ చేయలేకపోయినా, కనీసం ఆ కుటుంబం కోలుకోవడానికి ఈ సాయం ఒక నైతిక మద్దతుగా నిలుస్తుంది. అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ దరఖాస్తులను తక్షణమే సమర్పించాల్సి ఉంది; ఎందుకంటే, ఆకలికి అర్ధరాత్రి ఉండదు, అండగా నిలిచే సాయానికి ఆలస్యం కాకూడదు.

# నిరుద్యోగ యువతకు ‘ప్రగతి’ వారధి: ఖమ్మంలో భారీ జాబ్ మేళా!

కొత్తగూడెం ఏప్రిల్ 29 (జన సంఘర్షణ)




నిరుద్యోగం అనేది కేవలం ఒక వ్యక్తిగత సమస్య కాదు, అది ఒక సామాజిక సంక్షోభం. ఆ సంక్షోభాన్ని పరిష్కరించి యువత కలలకు రెక్కలు తొడిగే దిశగా ప్రభుత్వం వేస్తున్న ముందడుగు ఆశాజనకంగా ఉంది. జిల్లా కలెక్టర్ అంకిత్ మార్గదర్శకత్వంలో, ‘ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్’లో భాగంగా మే 4, 2026న ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించతలపెట్టిన ఈ భారీ జాబ్ మేళా నిరుద్యోగులకు ఒక సువర్ణావకాశం. ఇంటర్ నుండి పీజీ వరకు చదువుకున్న యువత కోసం ఐటీ, బ్యాంకింగ్, హెల్త్ కేర్ వంటి పదికి పైగా రంగాలకు చెందిన సుమారు 70కి పైగా ప్రముఖ కంపెనీలు ఒకే వేదికపైకి రావడం గమనార్హం. కేవలం డిగ్రీ పట్టాలు చేతిలో పట్టుకుని అవకాశాల కోసం ఎదురుచూడటం కంటే, ఇలాంటి వేదికలను అందిపుచ్చుకుని మన నైపుణ్యాన్ని నిరూపించుకోవడమే అసలైన విజయం. ఉమ్మడి ఖమ్మం జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఆన్‌లైన్ ద్వారా ముందస్తుగా రిజిస్ట్రేషన్ (https://satg.telangana.gov.in/prajapalana) పూర్తిచేసి, ఆత్మవిశ్వాసంతో తమ ఉపాధి వేటను ప్రారంభించాలి; ఎందుకంటే, సిద్ధంగా ఉన్నవారికే విజయం స్వాగతం పలుకుతుంది.

# మణుగూరు సింగరేణిలో అధికారుల ‘తిష్ట’.. బదిలీలకు డిమాండ్!

మణుగూరు ఏప్రిల్ 29 (జన సంఘర్షణ)



మణుగూరు ఏరియా సివిల్, పర్సనల్ విభాగాల్లో ఏళ్ల తరబడి తిష్టవేసిన అధికారులను వెంటనే బదిలీ చేయాలని కోరుతూ సామాజిక సేవకుడు కర్నే బాబురావు బుధవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్‌లో వినతిపత్రం అందజేశారు. జీఎం (సివిల్) ధనసరి వెంకటేశ్వర్లు, జీఎం (పర్సనల్) కవితా నాయుకులను కలిసి ఆయన వినతిపత్రాలు ఇచ్చారు.

# బదిలీ బాధ్యతకు సంకేతం.. విధి నిర్వహణే పరమావధి: సీఐ సురేష్

ఇల్లందు ఏప్రిల్ 29 (జన సంఘర్షణ)



ప్రభుత్వ కొలువులో బదిలీ అనేది కేవలం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి మారడం కాదు, అది కొత్త సవాళ్లను స్వీకరించే ఒక నిరంతర ప్రక్రియ అని ఇల్లందు సీఐ సురేష్ ఉద్ఘాటించారు. ఇటీవల ఇల్లందులో విధులు నిర్వర్తించి, బదిలీపై లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ చందర్‌ను సాగనంపుతూ సీఐ చేసిన వ్యాఖ్యలు ప్రతి ఉద్యోగిని ఆలోచింపజేసేలా ఉన్నాయి. “యూనిఫామ్ వేసుకున్న పోలీసు ఎక్కడ పనిచేసినా, ఏ హోదాలో ఉన్నా ప్రజలకు జవాబుదారీగా ఉండటమే అసలైన విధి నిర్వహణ” అని ఆయన స్పష్టం చేశారు. స్థానచలనం కలిగినప్పుడు కుంగిపోకుండా, కొత్త చోట మరింత నిబద్ధతతో, అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారం అనేది శాశ్వతం కాదు, కానీ ఆ పదవిలో ఉండి మనం ప్రజలకు అందించిన సేవలు, చూపిన మానవత్వం మాత్రమే చరిత్రలో నిలిచిపోతాయని ఆయన మాటలు గుర్తుచేస్తున్నాయి. బాధ్యతాయుతమైన విధి నిర్వహణలో నిబద్ధత ఉంటే, బదిలీలు కేవలం భౌగోళిక మార్పులే తప్ప ఆశయానికి అడ్డంకి కాదని సీఐ సురేష్ ఈ సందర్భంగా నిరూపించారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
గురువారం
30 ఏప్రిల్ 2026

# కలం యోధుడికి గౌరవం: రాఘబోయిన గూడెంలో దళిత జర్నలిస్టుకు ఘన సన్మానం



**ఇల్లందు ఏప్రిల్ 29 (జన సంఘర్షణ)**
సమాజంలోని అణగారిన వర్గాల గొంతుకగా నిలుస్తూ, తన కలంతో ప్రజా సమస్యలపై పోరాడుతున్న దళిత జర్నలిస్ట్ సుదర్శనకు అరుదైన గౌరవం దక్కింది. ఇటీవల ఆయన అందుకున్న 'దళిత రత్న' పురస్కారాన్ని పురస్కరించుకుని, రాఘబోయిన గూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఈసాల సురేష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో వార్తా సేకరణలో నిబద్ధత చాటుతూ, సామాజిక చైతన్యం కోసం కృషి చేస్తున్న సుదర్శన వంటి జర్నలిస్టులు ఈ తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా ఊరుమ్మడిగా జరిగిన ఈ గౌరవం, సామాజిక బాధ్యత పట్ల గ్రామానికి ఉన్న మక్కువను చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈసారి యుగంధర్, వార్డు సభ్యులు రమేష్, గ్రామ పెద్దలు కల్లోజు శ్రీనివాస్, బండి సుధాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూక్యా శంకర్, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు దేవబోయిన మధుతో పాటు గంగినేని సతీష్, బోడిక లక్ష్మయ్య, కొరివి ప్రసాద్ తదితరులు పాల్గొని సుదర్శనను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అక్షరమే ఆయుధంగా సాగుతున్న సుదర్శన ప్రయాణం మరిన్ని పురస్కారాలకు బాటలు వేయాలని వక్తలు ఆకాంక్షించారు.

# ఎల్లారెడ్డి మండల టాపర్‌గా బ్రిలియంట్ పాఠశాల విద్యార్థిని ముస్కాన్







**మండల టాపర్**

**ఎల్లారెడ్డి, ఏప్రిల్ -29(జన సంఘర్షణ )**
బుధవారం తెలంగాణ పదోతరగతి వార్షిక పరీక్షలో వెలువడిన ఫలితాల్లో ఎల్లారెడ్డి బ్రిలియంట్ హై స్కూల్ కు చెందిన ముస్కాన్ 577 మార్కులతో మండల టాపర్ గా, మండలంలోని మాచాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన బి. నందిని 575 మార్కులతో సెకండ్ టాపర్ గా నిలిచినట్టు మండల విద్యాధికారి ఎల్. రాజులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఈ విద్యాసంవత్సరానికి గాను 730 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరుకాగా 728 మంది విద్యార్థులు ఉత్తీర్ణులవగా 100కు 99.72 శాతం ఉత్తీర్ణత శాతం నమోదు అయినట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.

**ఫలితాల్లో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు**

పదవతరగతి ఫలితాలలో ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్ గాంధీ తెలిపారు. పాఠశాలలో 84 మంది విద్యార్థులకు 84 మంది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు. పాఠశాలకు చెందిన శ్రీజ 565 మార్కులతో మండలంలో సెకండ్ టాపర్గా నిల్చిందని అన్నారు. పాఠశాలకు చెందిన సంహితకు 558 మార్కులు జనన్యకు 555 మార్కులు సాధించి మండలంలో మంచి మార్కులు సాధించారని అన్నారు పాఠశాలలో 28 మంది 500 మార్కులకు పైగా సాధించారని అన్నారు.

# పది ఫలితాల్లో మెరిసిన విపుల్ - ఇల్లందు పట్టణానికి గర్వకారణం



**ఇల్లెందు ప్రతినిధి (జన సంఘర్షణ)**
ఇల్లందు పట్టణానికి చెందిన ప్రతిభావంతుడు విపుల్ పదవ తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి 600 మార్కులకు గాను 582 మార్కులు సాధించి పట్టణానికి గర్వకారణంగా నిలిచాడు. ఆమ్ బజార్ ప్రాంతానికి చెందిన కాలూరు నవీన్ కుమారుడైన విపుల్, మాంటిసోరి పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగిస్తూ ఈ అద్భుత విజయాన్ని సాధించాడు. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య విపుల్ ప్రతిభను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి సాధించిన ఈ విజయంతో ఇల్లందు పట్టణ ఖ్యాతి మరింత పెరిగిందని పేర్కొన్నారు. విపుల్‌తో పాటు ఆయన తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ ఎమ్మెల్యే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఫలితాల్లో అనుతీర్ణులైన విద్యార్థులు నిరుత్సాహానికి లోనుకాకుండా, ఈరోజు ఓటమిని రేపటి విజయానికి పునాది చేసుకోవాలని, గట్టి సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ దొడ్డా కిరణ్ మిత్ర డానియెల్, పెండేల రాజు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాంమహేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ల సంఘం గౌరవ అధ్యక్షురాలు పాయం స్వాతి, కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, నాయకులు బోళ్ళ సూర్యం తదితరులు విపుల్ విజయాన్ని అభినందించారు.

# ఆత్మీయ వేడుకలో ఒక్కటైన బిఆర్ఎస్ శ్రేణులు



**ఇల్లందు ఏప్రిల్ 29 (జన సంఘర్షణ)**
రాజకీయ ప్రయాణంలో సహచర కార్యకర్తలు, నాయకుల మధ్య ఉండే ఆత్మీయ బంధాలు పార్టీ బలాన్ని చాటిచెబుతాయి. తాజాగా బిఆర్ఎస్ నేత వైకుంఠం సోదరి వివాహ వేడుక ఇందుకు వేదికైంది. ఈ శుభకార్యానికి బిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు ఇల్లందు నియోజకవర్గ నేతలు మూడ్ కృష్ణ ప్రసాద్, మూలగుండ్ల ఉపేందర్ రావు, లలిత్ కుమార్ పాసి, పుచ్చకాయల ఉదయ్, ఫైనాన్స్ ఇమ్రాన్ తదితరులు ఈ వేడుకలో పాల్గొని వైకుంఠం కుటుంబ సభ్యులను అభినందించారు. నిరంతరం ప్రజాక్షేత్రంలో బిజీగా ఉండే నాయకులు, ఇలాంటి సామాజిక వేడుకల ద్వారా తమ మధ్య ఉన్న ఐక్యతను చాటుకోవడం విశేషం. ఒకే భావజాలంతో పనిచేసే వ్యక్తుల మధ్య ఇటువంటి ఆత్మీయ పలకరింపులు కేవలం వ్యక్తిగత గౌరవానికి మాత్రమే కాక, పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతాయి. సామాజిక అనుబంధాలే రాజకీయ సమన్వయానికి పునాదులని ఈ కార్యక్రమం మరోసారి స్పష్టం చేసింది.

# అక్షర సేద్యంలో అద్భుత విజయం

- టెన్త్ ఫలితాల్లో 'మార్గదర్శిని' ప్రభంజనం



**ఇల్లందు ఏప్రిల్ 29 (జన సంఘర్షణ)**
పరీక్షా ఫలితాలు కేవలం అంకెల సమాహారం కాదు, అవి విద్యార్థుల నిరంతర శ్రమకు, ఉపాధ్యాయుల మార్గ దర్శకత్వానికి నిలువెత్తు సాక్ష్యాలు. తాజాగా విడుదలైన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో 'మార్గదర్శిని హై స్కూల్' విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి విజయకేతనం ఎగురవేశారు. ముఖ్యంగా విద్యార్థిని జి. రిషిత 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి విద్యాసంస్థ కీర్తిని దశదిశలా చాటిచెప్పగా, మరో 30 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించడం ఆ పాఠశాలలోని బోధనా ప్రమాణాలకు అద్దం పడుతోంది. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, లక్ష్య సాధనలో చూపే ఏకాగ్రత ఉంటే అసాధ్యమైనది ఏదీ లేదని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయి. ఈ ఘనవిజయం పట్ల పాఠశాల కరస్పాండెంట్ దమ్మలపాటి వెంకటేశ్వర రావు, డైరెక్టర్లు యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ, మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. నేటి పోటీ ప్రపంచంలో గెలుపు అనేది ఆరంభం మాత్రమేనని, ఈ స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగించి సమాజానికి దిక్సూచిగా నిలవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# రాముడి సాక్షిగా.. మద్యం మాఫియా తెగింపు!




**భద్రాచలం ఏప్రిల్ 29 (జన సంఘర్షణ)**
ధర్మం వర్ధిల్లాల్సిన భద్రాద్రి పుణ్యక్షేత్రం నేడు మద్యం మాఫియా కబంధ హస్తాల్లో చిక్కి విలవిల్లాడుతోంది. ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లాల్సిన ఈ పుణ్య భూమిపై, మద్యం సిండికేట్లు నిబంధనలను యథేచ్ఛగా తుంగలో తొక్కుతూ 'బెల్టు' సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నాయి. ప్రతి గల్లీలోనూ విచ్చలవిడిగా సాగుతున్న ఈ అక్రమ దందా వెనుక అబ్కారీ శాఖ ఉన్నతాధికారుల 'అండదండలు' పుష్కలంగా ఉన్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ, భక్తుల మనోభావాలను తాకట్టు పెడుతున్న ఈ సిండికేట్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ఉన్న వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక మతలబు ఏమిటో సామాన్యుడికి అర్థం కాని ప్రశ్న. ఆధ్యాత్మికతను మంటగలుపుతూ, క్షేత్ర ప్రతిష్ఠను దిగజారుస్తున్న ఈ మాఫియా ముఠాపై ఉక్కుపాదం మోపకపోతే, రేపటి తరం ఈ పుణ్యక్షేత్రానికి వచ్చేది దైవ దర్శనానికా లేక ఈ అక్రమ అడ్డాల సందర్శనానికా అని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులారా.. మీ మౌనం సిండికేట్‌కు లాభమా? లేక వ్యవస్థల అసమర్థతకు నిదర్శనమా? జవాబు చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.


# ఏజెన్సీ యువతకు 'గిరిదర్శక్' ఉపాధి: ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం ఏప్రిల్ 29 (జన సంఘర్షణ)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం కొంగర కలాన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన 'గిరిదర్శక్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏజెన్సీ ప్రాంత యువతకు పర్యాటక రంగంలో ఉపాధి కల్పించడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని 18-35 ఏళ్ల యువతకు ఉపాధి కల్పించడం. భద్రాచలం, పర్ణశాల, కిన్నెరసాని వంటి పర్యాటక కేంద్రాల్లో వీరికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.

# ఇల్లందు ఖ్యాతిని చాటిన విపుల్

- గెలుపు సంబరమే కాదు... ఓటమిని గెలిచే ధైర్యమిచ్చిన ఎమ్మెల్యే కనకయ్య!



**ఇల్లందు ఏప్రిల్ 29 (జన సంఘర్షణ)**
పదో తరగతి ఫలితాల్లో ఇల్లందు పట్టణం గర్వించదగ్గ విజయాన్ని నమోదు చేసింది. ఆమ్ బజార్‌కు చెందిన కాలూరు నవీన్ కుమారుడు విపుల్ (మాంటిసోరి స్కూల్), 600 మార్కులకు గాను 582 మార్కులు సాధించి తన ప్రతిభతో నియోజకవర్గ ఖ్యాతిని ఇనుమడింపజేశాడు. ఈ అద్భుత విజయంపై ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థికి, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయితే, ఈ వార్త కేవలం విజయానికి పరిమితం కాలేదు; ఫలితాల్లో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఎమ్మెల్యే కనకయ్య చూపిన ఆదరణ ఆలోచింపజేసేలా ఉంది. "ఓటమి అనేది ముగింపు కాదు, అది రేపటి గెలుపుకు పునాది" అని పేర్కొంటూ, ఫెయిల్ అయిన విద్యార్థులు కృంగిపోకుండా గట్టి సంకల్పంతో ముందుకు సాగాలని ఆయన ఇచ్చిన పిలుపు విద్యా రంగంలో ఒక కొత్త భరోసాను నింపింది. మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ దొడ్డా కిరణ్, మిత్ర డానియెల్, ఇతర సీనియర్ నాయకులు ఈ అభినందన సభలో పాల్గొని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేశారు.

# తండ్రి కష్టం ఫలితం

- డీఏవీ మైనింగ్ స్కూల్‌లో 535 మార్కులతో మెరిసిన సుమశ్రీ
- పేదరికాన్ని జయించిన గిరిజన బాలిక... ఒడ్డుగూడెం గ్రామానికి గర్వకారణం




**ఇల్లందు ప్రతినిధి (జన సంఘర్షణ)**
ఒడ్డుగూడెం గ్రామపంచాయతీకి చెందిన లంబాడి గిరిజన నిరుపేద కుటుంబంలో జన్మించిన భూక్యా సుమశ్రీ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ విద్యలో తన ప్రతిభను చాటుకుంది. ఆమె తండ్రి కూలి నాలి చేస్తూ కుటుంబాన్ని పోషించడమే కాకుండా, తన కుమార్తె చదువు కోసం ఎన్నో కష్టాలు పడ్డారు. ఆ కష్టానికి తగిన ఫలితంగా మాదారం లోని డీఏవీ మైనింగ్ స్కూల్‌లో చదువుతున్న సుమశ్రీ ఇటీవల విడుదలైన పరీక్ష ఫలితాల్లో 535 మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. పేదరికం మధ్య కూడా పట్టుదలతో ముందుకు సాగి విజయాన్ని అందుకున్న ఆమె గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచింది. సుమశ్రీ విజయంపై కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ "శభాష్ సుమశ్రీ" అంటూ అభినందిస్తున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు అభ్యసించి మంచి మార్కులతో పాటు మంచి ఉద్యోగం సాధించి తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ఆశీర్వదించారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక


# చండూర్‌లో పెళ్ళింట విషాదం....

◆ రేణుక పెళ్లి కోసం పసుపు కట్నం వేడుక జరగాల్సి ఉండగా ప్రమాదం



చండూర్/ఏప్రిల్ 29/(జన సంఘర్షణ)

పెళ్లి కోసం రెండు కుటుంబాలు బిజీ బిజీగా నిమగ్నమైనారు. వధువు పెళ్లి కోసం బుధవారం పసుపు కట్నం వేడుక జరగాల్సి ఉండగా రోడ్డు ప్రమాదంలో వధువు కాళ్లు పోగొట్టుకుంది. ఈ ఘటన మెదక్ జిల్లా చీలప్ చేడ్ మండలం చండూరులో పెళ్లింట విషాదం చోటు చేసుకుంది. చండూర్ చిట్కుల్ మార్గంలో బుధవారం ఉదయం కారు ను ఢీ కొట్టిన బైక్. ఈ ఘటనలో పరశురాం అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా. ఆయన అక్క రేణుక తీవ్ర గాయలకు గురైంది. రేణుకకు రెండు కాళ్లు విరిగిపోవడంతో ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదం వల్ల పెళ్లి ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది.

# తిర్మలాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



పొతంగల్/ ఏప్రిల్ 29/(జన సంఘర్షణ)

పోతంగల్ మండల కేంద్రంలో తిర్మలాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమం . కార్యక్రమంలో బోయి సైదవ్వ సర్పంచ్, ఉప సర్పంచ్ సంజీవ్, ఎంపీడీవో చందర్ నాయక్, హౌసింగ్ ఏఈ ఆదర్శ గౌడ్, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్ గౌడ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బోధన్‌లో పీడీఎస్ బియ్యం దందా: 193 క్వింటాళ్లు స్వాధీనం

◆ బోధన్ శ్రీ సాయి ఆగ్రోస్ రైస్ మిల్లుపై పోలీసుల దాడి, 193 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం



బోధన్ ఏప్రిల్ 29/(జన సంఘర్షణ)

బోధన్ పట్టణంలోని శ్రీనివాస కాలనీలో సోమవారం రాత్రి సిసిఎస్ పోలీసులు శ్రీ సాయి ఆగ్రోస్ రైస్ మిల్ పై దాడి చేసి భారీగా పీడీ ఎస్ బియ్యాన్ని పట్టుకున్నరు. బోధన్ పట్టణ ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ తెలిపిన వివరాల ప్రకారం జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు ఏసీపీ మస్తాన్వలి బృందం దాడి చేసి సుమారు 193 క్వింటాళ్ల అక్రమ పిడిఎఫ్ బియ్యాన్ని సాధనపరచుకున్నట్లు వెంకటనారాయణ తెలిపారు. లారీలో ఉన్న 193 కింటాల్లా పిడిఎస్ బియ్యంతో పాటు లారీని స్వాధీన పరుచుకొని ఎన్ఫోర్స్మెంట్ డిటి హనుమంతు ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ ఉంచినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సివిల్ సప్లై అధికారులు అండతోనే : బోధన్ డివిజన్ పరిధిలోని పలు రైస్ మిల్లు బియ్యం నిల్వ ఉన్నప్పటికీ సివిల్ సప్లై అధికారుల నిఘా కొరవడంతో బోధన్ డివిజన్లో భారీగా పిడిఎస్ బియ్యం దందా కొనసాగుతుందని పలు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల పెగడపల్లిలో సైతం ఓ రైస్ మిల్లులో భారీగానే సిసిఎస్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు.

# ఘనంగా ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం




సదం, ఏప్రిల్ 29 (జన సంఘర్షణ)

పులిచెర్లలో శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయ మొదటి వార్షికోత్సవ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా అర్చకులు వివిధ రకాలైన దీపాలతో ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి, చిత్తూరు మాజీ పార్లమెంటు సభ్యులు రెడ్డప్ప, ఆలయ కమిటీ చైర్మన్ మురళీమోహన్ రెడ్డి ,రాయల్ మోహన్ ,శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయాన్ని వివిధ రకాలైన విద్యుత్ దీపాలతో అలంకరించారు.

# ప్రజల అవసరాలకు సరిపడా సమృద్ధిగా తాగునీటి సరఫరా చెయ్యాలి

◆ కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు ఆదేశాలు





కామారెడ్డి/ ఏప్రిల్ 29/(జన సంఘర్షణ)

నిజామాబాద్ అర్బన్ పరిదిలోని మున్సిపల్ కార్పోరేషన్ , నిజామాబాద్ రూరల్ లో ప్రతి నివాస ప్రాంతం ప్రజల అవసరాలకు సరిపడా సమృద్ధిగా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి. అధికారులకు సూచించారు. ప్రస్తుత వేసవిలో ఎక్కడ కూడా దాహార్తి సమస్య తలెత్తకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అన్నారు. నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయంలో బుదవారం నిజామాబాద్ అర్బన్, రూరల్‌లో నగర ప్రజలకు మంచి నిటి కోరత రాకుండా చూడాలని అధికారులతో మంచి నిటి సరఫరా స్థితిగతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా నీటి సరఫరా పరిస్థితి గురించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, చేపట్టాల్సి ఉన్న మరమ్మతులు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు. రానున్న రెండు మూడు నెలలు ఎంతో కీలకమైనందున, నీటి సరఫరా విషయంలో ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి కొరత ఏర్పడకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ, అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. పనులు చేపట్టడానికి ముందు స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా మరమ్మతులు చేపట్టే విషయాన్ని ప్రజలకు సైతం ముందుగానే తెలియజేస్తే వారు తగిన విధంగా సన్నద్ధం అవుతారని సూచించారు. చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని, చేతి పంపులకు ఫ్లషింగ్ చేయించాలని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పట్టణాలలో తాగునీటి సరఫరాపై సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరును పక్కాగా పర్యవేక్షణ జరపాలని, తాను కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ఎక్కడైనా నిర్లక్ష్యానికి తావిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ దిలీప్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్.ఈ రాజేందర్, డీపీఓ శ్రీనివాస్ రావు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, ఆయా మండలాల ఎంపీడీఓలు, ఏ.ఈలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఐఏఎస్ అధికారిణి డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టికి ఘన వీడ్కోలు

◆ జిల్లా అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివి : కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



బాన్స్వాడ /ఏప్రిల్ 29/(జన సంఘర్షణ)

బదిలీపై వెళ్తున్న ఐఏఎస్ అధికారిణి డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి గమీకి మంగళవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ.. డాక్టర్ కిరణ్మయి జిల్లాలో పనిచేసిన కాలంలో నిబద్ధత, అంకితభావంతో సేవలందించి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. మహిళా శిశు సంక్షేమం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో ఆమె తీసుకున్న చొరవ జిల్లా అభివృద్ధికి దోహదపడిందన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని సత్వర పరిష్కారానికి కృషి చేయడం, పారదర్శక పాలనకు కట్టుబడి పనిచేయడం ఆమె ప్రత్యేకత అని కలెక్టర్ పేర్కొన్నారు. యువ అధికారులకు ఆమె పనితీరు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి మాట్లాడుతూ.. ఇది తనకు శిక్షణ కాలమని, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మార్గదర్శకత్వంలో అనేక అంశాలు నేర్చుకున్నానని తెలిపారు. కలెక్టర్ సలహాలు, సూచనలు, ప్రోత్సాహం తన వృత్తి అభివృద్ధికి ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది, ముఖ్యంగా బాన్సువాడ ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని పేర్కొంటూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మదు మోహన్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని డాక్టర్ కిరణ్మయి ని సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

# యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల భవన నిర్మాణ శంకుస్థాపన

◆ ఉత్తమ విద్యార్థులకు అభినందనలు



నిజామాబాద్ /ఏప్రిల్ 29/(జన సంఘర్షణ)

బుధవారం బోధన్ మండలంలోని బేలాల్ గ్రామంలో 200 కోట్ల అంచనాల వ్యయంతో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి ప్రభుత్వ సలహాదారు స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ.. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ లో ఉన్న స్థలం మంజూరు కావడం తన అదృష్టమని తెలిపారు. విద్యార్థులు ఈ గురుకుల పాఠశాలో చదువుకుని బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని అశిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ ఒకే సముదాయంలో అన్ని అధునాతన సౌకర్యాలతో వసతిని కల్పిస్తూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో అందరికీ ఆదర్శంగా నిలిచేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోందని కలెక్టర్ తెలిపారు. కాంట్రాక్టర్లు భవాన్ని నాణ్యతతో నిర్మించాలన్నారు. విద్యార్థులను కలవడానికి వచ్చే తల్లిదండ్రులకు ప్రత్యేక వసతి భవనం నిర్మించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో మొదటి విడతలో గురుకుల పాఠశాల మంజూరు కావడం మన జిల్లాకు రావడం సంతోశమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాకు పెద్ద పీటవేస్తుందన్నారు. జిల్లాలో 20 కోట్లతో పాఠశాలలో విద్యర్థుల కోసం మరుగుదోడ్లు నిర్మించుట జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యయులు మంచి విద్యాను అందిస్తున్నారని విద్యార్థులు బాగా చదువుకొని మంచి ర్యాంకులు సాదించాలన్నారు. ఈ రోజు 10వ తరగతి పరిక్షలలో 600 మార్కులకు గాను 587మార్కులు సాదించిన విజయసాయి ను అభినందించారు. కెజీ నుండి 12 వరకు మంచి అవకాశమని తెలిపారు. ఈ సమావేశంలో ఉర్దు అకాడమి చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ దిలిప్ కుమార్, ఆర్డిఓ రాజేందర్, మున్సిపల్ చైర్మన్, సర్పంచ్, సంబందిత అధికాలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరగడం లేదు

◆ రైతులు క్షమించాలి...
◆ ఇప్పటివరకు 50 శాతం మత్రమే కొనుగోలు చేశాం
◆ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యలు



నల్గొండ /ఏప్రిల్29/ (జన సంఘర్షణ)

తెలంగాణ రాష్ట్రంలో ధన్యం కొనుగోలు వేగవంతం జరగడంలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న జాప్యాన్ని రైతులు క్షమించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం అంటేనే ధాన్యాగారం. ఈ యాసంగి సీజన్లో రైతులు కష్టపడ్డందుకు వారికి ఆశించిన రీతిలో దిగుబడులు వచ్చాయని మంత్రి వెల్లడించారు. బుధవారం మంత్రి నల్గొండలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భూమి పూజ చేసి అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చురుకుగా సాగడం లేదని మంత్రి అంగీకరించారు. విషయంలో రైతులు తమని క్షమించాలని మరో మారు మంత్రి విజ్ఞప్తి చేశారు. వేసవికాలం సమీపిస్తున్న సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా సంబంధిత శాఖ అధికారులు ఇప్పటినుంచే చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 50 శాతం మాత్రమే ధాన్యం కొనుగోలు జరిగాయని మంత్రి వెల్లడించారు.

# శ్రీ పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలకు అంకురార్పణ




**తిరుచానూరు, ఏప్రిల్ 29 (జన సంఘర్షణ)**

తిరుచానూరు లోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వసంతోత్సవాలకు బుధవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం 6 నుండి 7.30 గంటల వరకు పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకురార్పణ, సేనాధిపతి ఉత్సవం నిర్వహించారు. ఏప్రిల్ 30 నుండి మే 2 వరకు వసంతోత్సవాలు జరుగనున్నాయి. భక్తులు రూ.150 చెల్లించి ఈ ఉత్సవాల్లో పాల్గొనవచ్చు. మే 1న ఉదయం 9.30 గంటలకు స్వర్ణ రథోత్సవం జరుగుతుంది. మూడు రోజుల పాటు మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.30 వరకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. రాత్రి 7.30 నుండి 8.30 వరకు అమ్మవారు నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపుగా విహరిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏవిఎస్వో రాధాకృష్ణమూర్తి, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్లు ముని చెంగల్రాయులు, సురేష్, ఆగమ సలహాదారు మణికంఠ భట్టాచార్య, అర్చకులు బాబు స్వామి, వేంపల్లి శ్రీనివాసులుస్వామి, ఇన్స్పెక్టర్లు చలపతి, ప్రసాద్, మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట పెట్రోల్ బంక్‌లో ఆకస్మిక తనిఖీ చేపట్టిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

- **వాహనదారులకు పెట్రోల్ పట్టిన ఎమ్మెల్యే విజయశ్రీ**

**సూళ్లూరుపేట ఏప్రిల్ 29 (జన సంఘర్షణ)**

సూళ్లూరుపేట: ఇటీవల పెట్రోల్, డీజిల్ డిమాండ్ పెరిగిన నేపథ్యంలో, సామాన్య ప్రజలకు మరియు వాహనదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసేందుకు సూళ్లూరుపేట శాసనసభ్యురాలు లిడాక్టర్ నెలవల విజయశ్రీ బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. పట్టణంలోని రోడ్డులో ఉన్న తాజ్ పెట్రోల్ బంక్‌ను అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బంక్‌లోని స్టాక్ రిజిస్టర్లు, ఇంధన నిల్వలు, సరఫరా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇంధన సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ప్రజల పనులు ఆగిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని భరోసా ఇచ్చారు. కొరత సాకుతో కృత్రిమ అభావం సృష్టించినా లేదా వినియోగదారులకు ఇబ్బంది కలిగించినా సహించేది లేదని హెచ్చరించారు.

ప్రజల సంతృప్తి: బంక్ వద్ద ఉన్న వినియోగదారులతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడి, ఇంధన నాణ్యత, కొలతలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సత్వర స్పందన పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఏ సమయంలోనైనా ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిరంతరం నిఘా ఉంచాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట తహశీల్దార్, సర్కిల్ ఇన్స్పెక్టర్, మురళీకృష్ణ సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# సూళ్లూరుపేట బాలికల ఉన్నత పాఠశాల ఎదురుగా అస్తవ్యస్తంగా తయారైన డ్రైనేజ్ పట్టించుకోని అధికారులు

**సూళ్లూరుపేట: ఏప్రిల్ 29 ( జన సంఘర్షణ )**

సూళ్లూరుపేట పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ లోపాల వల్ల విద్యాసంస్థల ముందు దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. బస్టాండ్ సమీపంలో, ఆర్ అండ్ బి బంగ్లా ఎదురుగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ, బాలికోన్నత పాఠశాలల ముందు డ్రైనేజీ పూర్తిగా మూసుకుపోయి మురికి కూపాన్ని తలపిస్తోంది. ఈ పరిస్థితిపై తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ దేవదానం తుమ్మ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నాళ్లుగానో డ్రైనేజీ నిలిచిపోవడంతో మురుగునీరు నల్లటి కూపంగా మారి తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ మురుగునీరు కాలేజీ ప్రాంగణంలోకి చేరి, అక్కడి నుంచి రైల్వే ఫీడర్ రోడ్డువరకు వ్యాపించి పందుల గుంటలా మారిందని విమర్శించారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత విషమమవుతుందని, నీరు నిల్వ ఉండడం వల్ల దుర్వాసనతో పాటు దోమలు పెరిగి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులు ఎలా చదువులు కొనసాగించగలరని ప్రశ్నించారు. ముఖ్యంగా బాలికలు చదివే గర్ల్స్ హైస్కూల్ ముందు ఇలాంటి పరిస్థితులు నెలకొనడం ఆందోళనకరమని అన్నారు. మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీని శుభ్రపరచడంతో పాటు శాశ్వత పరిష్కారం కోసం కొత్త కాల్వలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మురుగు నీరు విద్యాసంస్థల్లోకి చేరకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు పక్షపాత ధోరణిని విడిచిపెట్టి, ఎదురుగా ఉన్న చందనా షాపింగ్ మాల్ వద్ద ఉన్నట్టే ఇక్కడ కూడా సరైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. లేనిపక్షంలో పైఅధికారులకు ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ దుర్గంధాన్ని భరించలేక పాదాచారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటేనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# అశేష జనవాహిని మధ్య జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి అంత్యక్రియలు

- **పోలీసు భద్రత మధ్య కొనసాగిన శవయాత్ర**
- **తమిళనాడు ప్రాతికేయల బృందం శ్రద్ధాంజలి**

**వి కోట, ఏప్రిల్ 29 జన సంఘర్షణ:**

వీకోట పట్టణం నందు మార్నింగ్ వాక్ చేస్తున్న ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డిని రౌడీషీటర్ తమిమ్ దారుణంగా హత్య చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. పోస్టుమార్టం అనంతరం చౌడేపల్లి వీధిలోగల స్వగృహం వద్ద అతని భౌతికకాయాన్ని ఉంచారు. కుల, మత, పార్టీలకు అతీతంగా వేలాదిమంది కడసారి చూపు చూసి శ్రద్ధాంజలి ఘటించారు. తమిళనాడు రాష్ట్రం చెన్నై పట్టణంలోని జర్నలిస్ట్ ఇంటిగ్రేటెడ్ యూనియన్ తరపున నేతలు హాజరై తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి, జరిగిన సంఘటనపై తమ నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పట్టపగలు అతి కిరాతకంగా రిపోర్టర్ ను హత్య చేసిన రౌడీషీటర్ ను ఎన్కౌంటర్ చేయాలని వీకోట జర్నలిస్ట్ యూనియన్ స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు డిమాండ్ చేసింది. మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం, పిల్లలకు ఉచిత విద్య, ప్రభుత్వ ఉద్యోగం తో పాటు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పత్రికా యాజమాన్యం తరపున అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రతినిధులు కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి సతీమణి రేణుక రెడ్డి మృతుని కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి శవయాత్రలో వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎస్ నాగరాజు స్వయంగా మోస్తూ మిత్రుని రుణం తీర్చుకున్నాడు. రాష్ట్ర వేర్ హౌస్ డైరెక్టర్ ఏఎం రంగనాథ్, జిల్లా దేశం పార్టీ ఉపాధ్యక్షులు రామచంద్ర నాయుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులు, రాంబాబు నాయుడు, పలమనేరు, కుప్పం నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు అంత్యక్రియల్లో పాల్గొని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వేలాదిమంది అశ్రు నయనాల మధ్య అంతిమ వీడ్కోలు జరిగింది. వి కోట పట్టణం నందు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.






# సమాజంలో సేవా దృక్పథంతో మెలగాలి... మాజీ సర్పంచ్ భవ్య పవన్

**జన సంఘర్షణ:**




సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో మెలగాలి అని జనసేన పార్టీ యువ నాయకుడు పుల్లూరు మాజీ సర్పంచ్ భవ్య పవన్ అన్నారు. బుధవారం ఎస్ఆర్ పురం మండలం గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ కు 15 వేల రూపాయలు విలువచేసే ఎయిర్ కూలర్ ను వితరణగా అందజేశారు... అనంతరం జనసేన నాయకుడు పవన్ ను అలాగే మండల అధ్యక్షుడు చిరంజీవి మండల ఉపాధ్యక్షుడు చార్లెస్ ను జీడి నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తిరుమల ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్ రవి ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ సతీష్ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రమాణ స్వీకారం

**నెల్లూరు జిల్లా- జన సంఘర్షణ:**




కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలుగుదేశం పార్టీలో కీలక బాధ్యతలను స్వీకరించారు. పార్టీ అత్యున్నత విధాన నిర్ణయాత్మక కమిటీ అయిన పొలిట్ బ్యూరో సభ్యురాలిగా ఆమె మంగళగిరిలోని టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో ఆమె ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ప్రమాణ స్వీకారం అనంతరం వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంతటి కీలకమైన బాధ్యతను అప్పగించినందుకు పార్టీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలకు అండగా ఉండటానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధితో పాటు రాష్ట్ర స్థాయిలో పార్టీ అప్పగించే ఏ బాధ్యతనైనా చిత్తశుద్ధితో నిర్వహిస్తానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పొలిట్ బ్యూరో సభ్యురాలిగా పదవి బాధ్యతల చేపట్టిన సందర్భంగా పలువురు టిడిపి రాష్ట్ర నాయకులు, కోవూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

# మంత్రినారా లోకేష్‌కి అభినందనలు తెలిపిన టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, చిత్తూరు ఎంపీ పార్లమెంట దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు ఏప్రిల్ 29(జన సంఘర్షణ)**



తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా ప్రమాణస్వీకారం చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన చిత్తూరు ఎంపీ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు దగ్గుమల ప్రసాదరావు. గుంటూరు తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులుగా ప్రమాణం స్వీకారం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుసహచర పార్లమెంటు సభ్యులతో.. తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ని కలిశారు. ఎంపీ, టిడిపి పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహచర పార్లమెంటు సభ్యులతో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.

# రావణాసుర వాహనంపై అగస్త్యేశ్వరుడు

**నారాయణవనం ఏప్రిల్ 29 (జన సంఘర్షణ )**



తిరుపతి జిల్లా నారాయణవనం మండలంలోని సముదాయం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ శైవ క్షేత్రంమైన శ్రీ మరకతవల్లి సమేత అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా తొమ్మిదో రోజు బుధవారం రావణాసుర వాహనంపై శ్రీ మరకతవల్లి సమేత అగస్త్యేశ్వరస్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నిత్య పూజా కార్యక్రమాల అనంతరం 10 గంటలకు స్వామి అమ్మవార్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి 8 గంటలకు శ్రీ మరకతవల్లి సమేత ఆగస్త్యేశ్వరస్వామి వారిని రావణాసుర వాహనంపై అధిరోహించి కోలాటాలు, భజనలు, మేళ తాళాల మంగళ వాయిద్యాల నడుమ గ్రామపురవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు టెంకాయ కర్పూరహారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జత ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులు రమేష్ గురుకుల్, గౌతమ్ గురుకుల్, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ లో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**-ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్ :**
రామంతాపూర్ లో శ్రీశ్రీశ్రీ మహాంకాళమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు ప్రజలందరికీ ఆయు రారోగ్యాలు,సుఖ సంతోషాలు, అష్టైశ్వ ర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిం చారు,ఈకార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు భీష్మ గౌడ్,సంజీవ్ రెడ్డి,నాగేందర్, తాఫిక్, రఫీక్,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్, ,గణేష్ నాయక్, అరుణ్ పటేల్, సందీప్,భాస్కర్ షాగా శ్రీధర్,ముత్యాల బాబు,ఎస్ జంగయ్య, కృష్ణ,ఎం,జంగయ్య,ముత్యాల బాబు,సత్తి అన్న,సచిన్,నయీం,యోగి విశాల్,పాల్గొన్నారు

# మహాంకాళమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్:**
ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతా పూర్లో ఉన్న శ్రీశ్రీశ్రీ మహాంకాళమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్స వం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకు న్నారు. దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.మహోత్సవంలో వేద పండితులు నిర్వహించిన ప్రత్యేక హోమాలు, పూజలు భక్తులను ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్ర మంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొ న్నారు.

# కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్:**
ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో కాప్రా డివిజన్ పరిధిలోని అశోక్ కాలనీ మరియు సాయి సుమ ఎన్క్లేవ్ ప్రాంతాలలో రూ. 75 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. స్థానిక ప్రజలు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు ఈ రోడ్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.కాలనీ వాసులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,బైరీ నవీన్ గౌడ్ కాలనీ నివాసులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య చేసిన వ్యక్తిని పట్టుకున్న పోలీసులు.....

**వివరాలు వెల్లడించిన సీఐ శ్రీలక్ష్మి,ఎస్సై శివరామకృష్ణ.**




**చంద్రుగొండ**
చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యన్నపాలెం గ్రామం లో జరిగిన మహిళ హత్య కేసు నమోదు అయిన కేసులో నిందితుడు బొప్పి నాగరాజు, ను బుధవారం చంద్రుగొండ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో మృతురాలు బొప్పి పున్నేశ్వరి, ను ఆమె భర్త అయిన నిందితుడు బొప్పి నాగరాజు, తరచుగా మద్యం సేవించి, పేకాటలు కోడి పందాలకు అలవాటు పడి శారీరకంగా, మానసికంగా వేధించేవాడు. తేదీ 21-04-2026 నాడు నిందితుడు మద్యం మత్తులో తన భార్యను తిట్టి అనుమానించి, కూరగాయలు కోసే కత్తితో ఆమెను పొడిచి తీవ్రంగా గాయపరిచాడు. గాయపడిన ఆమెను ఖమ్మం కు తరలించగా, చికిత్స పొందుతూ 25.04.2026 న మరణించింది. దర్యాప్తు సమయంలో బుధవారం నిందితుడిని పట్టుకొని పంచుల సమక్షంలో విచారించగా, నేరం జరిగిన విధానాన్ని వెల్లడించినాడు. నిందితుడు వెల్లడించిన సమాచారం మేరకు, నేరానికి ఉపయోగించిన కూరగాయలు కోసే కత్తిని పంచుల సమక్షంలో రికవరీ పంచనామా ద్వారా స్వాధీనం చేసుకున్నారు.

# పేదల ఇండ్ల స్థలాలకై ఇంకెన్నాళ్లీ నిరీక్షణ

**-గుడిసె వాసులకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలి**
**-ఎర్రజెండా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం**
**-సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**
**-వరంగల్ లో వివిధ పార్టీల నుంచి సిపిఐలో భారీ చేరికలు**



**వరంగల్**
ఇండ్ల స్థలాల కోసం పేదలు ఇంకెన్నాళ్లు నిరీక్షించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు అన్నారు. వరంగల్ గవిచర్ల క్రాస్ వద్ద గల జీకే ఫంక్షన్ హాల్ లో లక్ష్మీపురంకు చెందిన వివిధ పార్టీల వారు 400 కుటుంబాలు బుధవారం సిపిఐలో చేరారు. ఈ సందర్భంగా సిపిఐలో చేరిన వారికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాల నుండి నిరుపేదలు ఇండ్లు,ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు, గుడిసె వాసులకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల, గుడిసె వాసుల సమస్యల పరిష్కారం ఎర్ర జెండా పార్టీతోనే పరిష్కారం అవుతాయని అన్నారు. దేశంలో రానున్న రోజులలో కమ్యూనిస్టులకే భవిష్యత్తు ఉంటుందని, ప్రజలు చట్టసభల్లో కమ్యూనిస్టులు బలంగా ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం సిపిఐ ఉద్యమిస్తున్నదని, ముఖ్యంగా నిరుపేదలైన గుడిసెవాసులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలకు పట్టాల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్నదని అన్నారు. ఎర్రజెండా పోరాటాలతో పేదలకు భూములు, ఇండ్లు దక్కుతాయని, ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ఎస్ కే. బాష్ మియా, రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్, నాయకులు సంగి ఎలేందర్, ల్యాదెళ్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# మహాకాళి దేవి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్





**ఉప్పల్**
రామంతాపూర్ ప్రాంతంలోని శ్రీశ్రీశ్రీ మహాకాళి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కోసం భక్తులంతా ఐక్యంగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వల్లపు జగన్ యాదవ్తో పాటు బుర్రరాజు, సంతోష్, ఉపేందర్, ఆనంద్, బీరప్ప, శివ తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర పదవ తరగతి ఫలితాల్లో వి.వి.ఎన్ భాష్యం ప్రభంజనం




**కూకట్ పల్లి :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద్ నగర్లోని వి.వి.ఎన్ భాష్యం విద్యాసంస్థ పదవ తరగతి ఫలితాల్లో మరోసారి తన ప్రతిభను చాటుకుంది. ప్రతి ఏడాది మెరుగైన ఫలితాలతో ముందుకు సాగుతున్న ఈ సంస్థ, ఈసారి కూడా అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ ఏడాది ఫలితాల్లో పి. శృతి, ధర్ గుణ సాయి శరణ్ విద్యార్థులు 595 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. వీరి తరువాత K. హనీష, K. అనురాధ 594 మార్కులు, ఎం. జోస్ 592 మార్కులు సాధించారు. అలాగే బి. రోహన్ ఆనంద్, ఎన్.. మౌనిక, V. (విద్యార్థి) 591 మార్కులు, జ్ఞానశ్రీ, T. శ్రీజతిన్ 590 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబర్చారు. ఫలితాల గణాంకాలను పరిశీలిస్తే, 590 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 10 మంది ఉన్నారు. 580 పైగా మార్కులు సాధించిన వారు 45 మంది, 570 పైగా మార్కులు సాధించిన వారు 94 మంది, 550 పైగా మార్కులు సాధించిన వారు 180 మంది, 500 పైగా మార్కులు సాధించిన వారు 321 మంది ఉన్నారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని పాఠశాల యాజమాన్యం తెలిపింది. వి.వి.ఎన్ భాష్యం విద్యాసంస్థ ఈ ఫలితాలతో మరోసారి విద్యా రంగంలో తన ప్రత్యేకతను నిలబెట్టుకుంది.

# కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని తిరుమలలో ప్రార్థించిన బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్ :**
చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్,జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం అనంతరం బన్నాల గీతా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా కొనసాగాలంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని వెంకటేశ్వర స్వామిని కోరినట్లు చెప్పారు.తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి పత్రాన్ని లబ్ధిదారులకు అందజేసిన మాజీ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్

**కుత్బుల్లాపూర్:**
దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ తాండకు చెందిన కొర్ర రేఖ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా, వారి పరిస్థితిని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు మాజీ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్ వివరించారు.విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వెంటనే స్పందించి, ప్రభుత్వం నుంచి మంజూరు చేయించిన రూ.2 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి పత్రాన్ని లబ్ధిదారులకు ఈరోజు అందజేశారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ సహాయంతో చికిత్సకు ఆర్థిక భరోసా లభించిందని లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
గురువారం
30 ఏప్రిల్ 2026

## ఫలితం ఏదైనా... బిడ్డలను అక్కున చేర్చుకోండి!

**-పరీక్ష ఫలితాలు జీవితానికి ముగింపు కాదు**

**- బాలానగర్ సీఐ టి.నరసింహ రాజు సందేశం**




**కూకట్పల్లి :**
తెలంగాణలో రాష్ట్రంలో పదవతరగతి ఫలితాల సందడి మొదలైంది. ఒకవైపు ఆనందం... మరోవైపు ఆందోళనతో ఉన్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు బాలానగర్ పోలీసులు ఒక బలమైన సందేశం అందించారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు కీలక సూచనలు సూచనలు చేశారు. "మార్కులు కేవలం ఒక అంకె మాత్రమే... అవి మీ జీవితాన్ని నిర్ణయించవు!" "ఫలితం ఏదైనా... అది ముగింపు కాదు, కొత్త ఆరంభానికి తొలి అడుగు!" విద్యార్థులకు ఫలితాలు అనుకున్నట్టు రాకపోయినా నిరాశ చెందకండి. ఆత్మహత్యలాంటి తీవ్రమైన నిర్ణయాలకు దూరంగా ఉండండి. ఓటమి కూడా విజయం వైపు తీసుకెళ్లే మార్గమే అని గుర్తుంచుకోండి. తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెట్టకండి, ఇతరులతో పోల్చి వారి మనసు నొప్పించకండి, వారు మౌనంగా ఉన్నా... ఒంటరిగా ఉంటే వెంటనే మాట్లాడి ధైర్యాన్ని ఇవ్వండి. ప్రేమ, సహనం, అండ... ఇవే పిల్లలకు నిజమైన బలం అత్యవసర సహాయం కోసం డయల్ చేయండి: 100 అవసరమైతే మానసిక నిపుణుల సహాయం తీసుకోండి "ప్రాణం ఉంటేనే భవిష్యత్తు ఉంటుంది... మీ బంగారు రేపటి పునాది మీ జీవితం!" సైబరాబాద్ పోలీసులు ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటారు. ఒక పరీక్ష ఫలితం మీ కథను నిర్ణయించదు... మీ ధైర్యమే మీ భవిష్యత్తును నిర్మిస్తుంది!

## పది ఫలితాల్లో షైన్ విద్యార్థుల ప్రభంజనం




**హనుమకొండ:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవతరగతి పరీక్షాఫలితాల లో షైన్ విద్య సంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని షైన్ విద్యాసంస్థల అధినేత మూగల కుమార్ యాదవ్ తెలిపారు.పదవతరగతి పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు వారి ఉన్నతికి శ్రమించిన అధ్యాపకులను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలలో మొత్తం 600 మార్కులకు గాను ఏ . అక్షర 588 మార్కులు సాధించగా, యల్. రేవంత్, ఎండ్. అఫ్రోజ్ 586 మార్కులు, సమీరా నయీమ్ 585 మార్కులు, వెలుదండి. సీమ, జి. సంహిత, కే. సుమిత్ 584 మార్కులు, టి. హాసిని, ఏ. ప్రశాంతి, ఏ. సుశాంత్, సీహెచ్.సిరి, 583 మార్కులు, వి. జాహ్నవి, మార్క శ్రీధర్ 582 మార్కులు, ఏ. హర్షిని 581, పి.యతిన్, పి.హర్షిత 580 మార్కులు సాధించినట్టు షైన్ విద్యాసంస్థల అధినేత మూగల కుమార్ యాదవ్ వెల్లడించారు. 302 విద్యార్థులు 85%లకు పైగా విద్యార్థులు మాథ్స్ లో సాధించడం గర్వకారణం అని, ఐఐటీ ఫౌండేషన్, నీట్ తో పాటు పదవ తరగతి పరీక్షలకు ప్రత్యేక శిక్షణా ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాడెంట్ మూగల రమ, షైన్ పబ్లిక్ స్కూల్, ఎర్రగట్టుగుట్ట బ్రాంచ్ సెక్రటరీ జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఐఐటీ కోఆర్డినేటర్ మూగల రమేష్ యాదవ్, ప్రిన్సిపల్స్ పి.విశాల్, కే.దినేష్, రాజకుమార్, కవిత, ప్రగతిరెడ్డి, సబితా, మానస, కాలేజీ ప్రిన్సిపల్స్ రాజుగౌడ్, పులి శ్రీనివాస్ గౌడ్, ఎం.రాజేందర్ ఉపాధ్యాయబృందం, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ సుజాతనగర్ ప్రభంజనం








**సుజాతనగర్ :**
కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠ శాలలో పదవ తరగతి ఫలితాల్లో మరోసారి తమ ప్రతిభను చాటారు. ప్రతి ఏడాది మెరుగైన ఫలితాలతో ముందుకు సాగు తున పాఠశాల ఈసారి కూడా అద్భుత విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 82 మంది ఎగ్జామ్స్ రాయగ అందులో 63 మంది ఉత్తీర్ణతలయ్యారు. అంటే 77% ఉత్తీర్ణతలు పొందిన పాఠ శాల పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ సుజాతనగర్ పాఠశాల ఈ ఫలితాల్లో అబ్బాయి లలో పి భార్గవ్, 495 మార్కులు సాధించారు. బాలికలలో ఎం నిహారిక, 489 మార్కులు సాధించారు. అలాగే 438, 441. 439. 455.400. లకు పైగా మార్కులు సాధించిన 35 మంది విద్యార్థులు వారి కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ ఫలితాలతో మరోసారి విద్యా రంగంలో తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్నారు .

## పది ఫలితాల్లో హోతీ-(కె) గురుకుల పాఠశాల విద్యార్థినుల ఘనవిజయం

**జహీరాబాద్**
జహీరాబాద్ బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో జహీరాబాద్ మండలం హోతీ-(కె)లోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్/ జూనియర్ కాలేజ్ బాలికలు విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఈ పాఠశాల విద్యార్థినులు అత్యుత్తమ ఫలితాలతో తమ పాఠశాల పేరును నిలబెట్టారు.ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలకు మొత్తం 80 మంది విద్యార్థినులు హాజరుకాగా, 99 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కేవలం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, మార్కుల విషయంలోనూ విద్యార్థినులు సత్తా చాటారు. మొత్తం విద్యార్థినులలో 62 మంది 500లకు పైగా మార్కులు సాధించడం విశేషం.గొల్ల మనసా 554/600 బెలేగే దిక్షిత 553/600 అరుపుల మంజుల కుమారి551/600 చిల్లర్గి ఇస్మాయిల్ బీ 550/600 బల్లేపు దిక్షిత 549/600 బ్రహ్మణ సమ్యుక్త 549/600 విద్యార్థినుల ఘనవిజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ ఎ. సురేఖ గారు హర్షం వ్యక్తం చేశారు.




విద్యార్థినుల కష్టం, ఉపాధ్యాయుల బోధనా పటిమ తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆమె పేర్కొన్నారు. విజయం సాధించిన విద్యార్థినులకు, వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయ బృందానికి ఆమె హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## జహీరాబాద్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా

**చైర్మన్ తీరుపై విపక్ష కౌన్సిలర్ నామ స్రవంతి రవికిరణ్ ఆగ్రహం**



**జహీరాబాద్**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో ఏప్రిల్ 30న జరగాల్సిన కౌన్సిల్ సాధారణ సమావేశం వాయిదా పడింది. మున్సిపల్ చైర్మన్ అనారోగ్యానికి గురైన కారణంగా ఈ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే, ఈ వాయిదా వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ప్రతిపక్ష కౌన్సిలర్లు మండిపడుతున్నారు.మున్సిపల్ నిబంధనల ప్రకారం ఏప్రిల్ 27న నోటీసు జారీ చేసి, 30వ తేదీ ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాల్లో సుమారు 33 కోట్ల అభివృద్ధి పనుల అంచనాలతో 35 అంశాలతో అజెండా రూపొందించి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించి అత్యంత కీలకమైన అంశాలు చర్చకు రావాల్సి ఉంది. సుమారు రూ. 1 నుండి 37 వార్డుల్లో 33 కోట్లతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి నిర్వహించాల్సిన సమావేశాన్ని ఒక్కరోజు ముందు హఠాత్తుగా చైర్మన్ అనారోగ్యం సాకుతో మీటింగ్ను వాయిదా వేయడంపై 23వ వార్డు కౌన్సిలర్ నామ స్రవంతి రవి కిరణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ చైర్మన్, అధికారులు కావాలనే నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారన్నారు. పట్టణ అభివృద్ధికి సంబంధించిన కీలకమైన అంశాలపై చర్చ జరగకుండా అడ్డుకోవడానికే అనారోగ్యం పేరుతో డ్రామాలు ఆడుతున్నారన్నారు, వాస్తవానికి మున్సిపల్ చైర్మన్ అనారోగ్యానికి గురైతే, అతని స్థానంలో వైస్ చైర్మన్ సమావేశాన్ని నిర్వహించవచ్చునని కేవలం రాజకీయ దురుద్దేశంతోనే సమావేశం వాయిదా వేశారని ఇది ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని ఆమె అన్నారు.

## టెన్త్ ఫలితాల్లో బోడుప్పల్ శ్రీ చైతన్య ప్రభంజనం

**-ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాల ప్రధానం**

**ఉప్పల్ :**
2025-2026 విద్యాసంవత్సరం ఎస్.ఎస్.సి (SSC) ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల అద్భుతమైన విజయాలను నమోదు చేసి, విద్యా రంగంలో తన అగ్రస్థానాన్ని మరోసారి చాటుకుంది. ఈ ఏడాది విద్యార్థులు అత్యుత్తమ మార్కులుమరియు స్టేట్ లెవల్ ర్యాంకులతో అసాధారణ ప్రతిభను కనబరిచారు.ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని, పాఠశాల ప్రాంగణంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల కఠోర శ్రమను, వారికి వెన్నుముకగా నిలిచిన ఉపాధ్యాయులను మరియు తల్లిదండ్రులను ఈ వేదికపై గౌరవించుకున్నారు.

**ముఖ్య అతిథుల చేతుల మీదుగా పురస్కారాలు**

పాఠశాల యాజమాన్యం మరియు ప్రతినిధులు ఈ వేడుకలో పాల్గొని విద్యార్థులకు అవార్డులను అందజేశారు: సామ అశోక్ రెడ్డి (ప్రిన్సిపల్): విద్యార్థుల క్రమశిక్షణను మరియు వారి మేధోశక్తిని అభినందించారు.లి సామ శోభా రాణి (వైస్ ప్రిన్సిపల్): నిరంతర పర్యవేక్షణ మరియు పాఠశాల ప్రమాణాలే ఈ విజయానికి నాంది అని పేర్కొన్నారు. సామ సాయి అభిషేక్ రెడ్డి (డైరెక్టర్): విద్యార్థులను పోటీ ప్రపంచానికి సిద్ధం చేయడంలో శ్రీ చైతన్య పాఠశాల ఎల్లప్పుడూ ముందుంటుందని ఉద్ఘాటించారు.త్రివిధ శక్తుల




విజయం: విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు డైరెక్టర్ సామ సాయి అభిషేక్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఈ విజయం కేవలం విద్యార్థులదే కాదని, ఇది ఒక ఉమ్మడి కృషి అని కొనియాడారు:

1. విద్యార్థులు: ఎస్.ఎస్.సి పరీక్షల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి సరికొత్త రికార్డులు సృష్టించినందుకు వారిని సన్మానించారు.
2. ఉపాధ్యాయులు: నిరంతర మార్గదర్శకత్వం చేస్తూ, విద్యార్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపునిచ్చారు.
3. తల్లిదండ్రులు: విద్యార్థులకు ఇంటి వద్ద సరైన వాతావరణాన్ని కల్పిస్తూ, పాఠశాల యాజమాన్యానికి పూర్తి సహకారం అందించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

**మార్కులు**

| | |
|---|---|
| 591 - | 1 |
| 580-589 - | 7 |
| 570-579 - | 16 |
| 560-569 - | 25 |
| 550 - 559 - | 28 |
| 540-549 - | 25 |
| 530 - 539 - | 22 |
| 520 - 529 - | 20 |
| 510 - 519- | 15 |
| 500 - 509 - | 18 |




500 కంటే ఎక్కువ మార్కులు 177 మంది విద్యార్థులు సాధించారు.భవిష్యత్తు లక్ష్యం ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సామ అశోక్ రెడ్డి గారు మాట్లాడుతూ, "సరైన దిశానిర్దేశం ఉంటే విద్యార్థులు ఏ శిఖరాన్నైనా అధిరోహించగలరని మా పిల్లలు నిరూపించారు. పాఠశాల పని వేళల తర్వాత కూడా కష్టపడిన మా టీచర్లు, మాపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులకే ఈ విజయ క్రెడిట్ దక్కుతుంది" అని అన్నారు.అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులకు ట్రోఫీలు మరియు ప్రశంసా పత్రాలను అందజేయడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది.

## టెన్త్ ఫలితాలలో మార్మోగిన మాస్టర్ జీ

**580 మార్కులతో విజేత గా నిలిచిన విద్యాసంస్థ**




**హనుమకొండ:**
పదోతరగతి ఫలితాల్లో మాస్టర్ జీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి, అత్యుత్తమ మార్కులతో మాస్టర్ జీ కీర్తిని దశదిశలా చాటారు.పాఠశాల విద్యార్థులు సాధించిన ర్యాంకుల పట్ల మేనేజ్మెంట్ తో పాటు అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.కుంభ శ్రేష్టి నిధి 580 మార్కులు ,సయ్యద్ బుష్రా లోరీన్ 579, దీక్షా గంగోత్రి 575,ఉమ్మె హబీబా 574,చిలగాని లాస్య 573,ఉప్పు గీతిక 572,సోమ హన్సిక 567,జీ. శ్రీశాంత్ రెడ్డి 567 ,శ్రీలయ 566 మార్కులు సాధించారు.పరీక్షలకు హాజరైన 146 మంది విద్యార్థులలో, ఏకంగా 29 మందికి 550 పైగా మార్కులు,87 మంది విద్యార్థులు 500 పైచిలుకు మార్కులు సాధించి రికార్డు సృష్టించారు.అంకితభావంతో చదివిన విద్యార్థులు, వారికి దిశానిర్దేశం చేసిన ఉపాధ్యాయుల కృషితో అత్యుత్తమ మార్కుల సాధించామని మాస్టర్ జీ విద్యాసంస్థల చైర్మన్, కాకతీయ కార్బన్ డెవలప్మెంట్ అథారిటీ మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు.టెన్త్ ఫలితాలో రాణించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులు సాధించిన ఈ విజయం మా పాఠశాల నాణ్యమైన విద్యాబోధనకు నిదర్శనం అన్నారు.కష్టపడి చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు, వారికి వెన్నుదన్నుగా నిలిచిన తల్లిదండ్రులకు, నిరంతరం శ్రమించిన ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు అన్నారు.రాబోయే రోజుల్లో కూడా ఇదే విధమైన నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తామని మాస్టర్ జీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co